జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 12 ఆగస్టు 2025 పేజీలు : 10





2

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన ఉన్న

## ధ్యాస అభివృద్ధిపై లేదు



2

## ఎన్నికల నోటిఫికేషన్‌లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పని చేయాలి. యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం.

# మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే



ప్రజలతో నేరుగా ముఖాముఖి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరును ఫస్ట్ ప్లేస్ లో నిలుపుతాం

ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

నిర్మాణంలో ఉన్న ప్రతి ఇందిరమ్మ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే బీర్ల

ఎమ్మెల్యేకు రాఖీ కట్టి - నువ్వు మా పెద్దన్న అంటూ మహిళల ఆత్మీయ పలకరింపు

గుండాల ఆగస్టు11 (ప్రజాజ్యోతి న్యూస్):

**ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజలతో మార్నింగ్ వాక్ నిర్వహించారు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం గుండాల మండలంలో పలు వార్డులలో ప్రజలతో మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాలని తెలిపారు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు పనులు పురోగతి ఏ విధంగా ఉందో లబ్ధిదారులతో మాట్లాడారు త్వరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఉండకూడదు మొదటి విడత ఉన్న నిర్మాణాలు ...మిగతా 2లో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు..

# సత్వర న్యాయం అందించాలి

గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

10



4



## సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి

2

## గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు

**మంత్రి పదవి ఇవ్వనందుకు 1000 కోట్లు సీఎంను అడిగిన ఇస్తారు కదా**

**నిలకడ లేని రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడు అలాగే మాట్లాడుతాడు**

**నాకు ఏఐసీసీ నేతలు మునుగోడు టికెట్ ఇస్తామని లెటర్ ఇచ్చారు కానీ టికెట్ మీకు ఇచ్చారు కదా**

**ఓ టీవీ ఇంటర్వ్యూలో కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి వ్యాఖ్యలు**

**రాజగోపాల్ రెడ్డి పై చలమల్ల కృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేతల మండిపాటు**

**తక్షణం రాజగోపాల్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 11, (ప్రజాజ్యోతి) :**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస నియోజకవర్గం అభివృద్ధిపై లేదని మరో కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి వ్యాఖ్యానించడని సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరంటోతు శ్రీనివాస్ నాయక్ విమర్శించారు. ఇటీవల ఓ టీవీ ఇంటర్వ్యూలో చలమల్ల కృష్ణారెడ్డిని విలేకరి అడిగిన ప్రశ్నలకు బదులుగా ఆయన రాజీనామా చేస్తానంటూ రాజగోపాల్ రెడ్డి బెదిరిస్తాడే తప్ప చేయడన్నారు. తనకు కూడా రాజగోపాల్ రెడ్డి బిజెపిలోకి వెళ్లినప్పుడు మునుగోడు టికెట్టు ఇస్తామని ఐదుగురు ఎఐసిసి నాయకులు లెటర్ ఇచ్చారు అయినా టికెట్ నాకు కాకుండా మీకు ఇచ్చారు కదా అని అని గుర్తు చేశారు. మంత్రి పదవి ఇవ్వనందుకు ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని మునుగోడు అభివృద్ధికి 1000 కోట్లు అడిగిన ఇస్తారు కదా అని సూచించారు. అధికారులతో రాజగోపాల్ రెడ్డి తరచూ సమీక్షలు చేస్తున్నారు తప్ప నిధుల కోసం ముఖ్యమంత్రిని, మంత్రులను అడగడం లేదన్నారు. అధికారులు ఏం చేస్తారని రాజగోపాల్ రెడ్డి వెళ్లి అడిగితే నిధులు ఇస్తారు అని వివరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలకడ లేని వ్యక్తి అని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేద ని రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి పదవి లేకుండా మునుగోడు అభివృద్ధికి అవసరమైన నిధులు ఎన్ని అయినా తెచ్చుకోవచ్చునని ఆ ఇంటర్వ్యూలో చలమల కృష్ణారెడ్డి సూచించారు. ఈ వ్యాఖ్యలపై సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. చలమల్ల కృష్ణారెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని పట్టించుకోకుండా చలమల కృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి అయింది కాదని వారు తప్పు పట్టారు. వెంటనే కృష్ణారెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కరంటోత్ బిక్షపతి నాయక్, మాజీ సర్పంచ్ లు దోనూరు జైపాల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కడి చంద్రారెడ్డి, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్‌లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి.

యాదాద్రి జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ




**భువనగిరి,ఆగస్ట్11(ప్రజాజ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పనిచేయాలి.యాదాద్రి భువనగిరి జిల్లా లో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా, సోమవారం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ దివ్య విచేయడం జరిగింది.నీలం పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర,మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు సునీత రావు,ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి మరియు,మండల,గ్రామ బ్లాక్.బూత్ కమి కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న,విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు అదేవిధంగా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని స్థానిక సంస్థలలో,50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లుగా శాసనసభలో మరియు పార్లమెంటులో 30% శాతం మహిళ సభ్యులు ఉండేటట్లు ప్రతి ఒక్కరు పోరాటం,చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కవిత వనజ రెడ్డి జయబ్లాక్ అద్యక్షులు స్వరూప రాణి మాధవి మండల అధ్యక్షులు సమావే శంలో జిల్లా,పి రజిత దీప ఎన్ రేణుక.స్వాతి,అనిత చింతకిది రేణుక పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని అధికారులు బిల్లులు పెండింగ్ లేకుండా అప్డేట్ చేయాలని ఆదేశించారు మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ నిర్మాణం లబ్ధిదారు ఉత్సాహంతో నిర్మించుకుంటున్నారని మరో రెండు నెలల్లో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయిస్తానని అన్నారు. ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పలువురికి సిమెంటు బస్తాలు ఇస్తానని హామీ ఇచ్చారు గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంతో ఇందిరమ్మ పథకాన్ని తెచ్చిందన్నారు ఇల్లు కట్టుకుంటున్న పేదల కళ్ళల్లో ఎంతో ఆనందం కనిపిస్తుందని ఆనందాన్ని చూస్తుంటే తనకు ఎంతో సంతోషం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రహారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు అనంతరం వాటర్ ప్లాంట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా వాళ్ళ సమస్యలను వినతి పత్రం రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు విద్యార్థినిలు మహిళా టీచర్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిసి రోడ్లు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, ధ్యాప కృష్ణారెడ్డి, సిసి బ్యాంక్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి,డాక్టర్ పోడిశెట్టి వెంకన్న గౌడ్ , కొడపర్తి భాస్కర్, సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఎలికట్టి ప్రశాంత్ గౌడ్, పండుగ ఉపేందర్, కొలిపాక శీను, నల్ల శీను, దేవనబోయిన ఐలయ్య, ఎండి షర్ఫుద్దీన్, చిందం ప్రకాష్ ,తాసిల్దారు హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్ రావు, ఎంపీఓ ఎంఎస్ సలీం, ఎంఈఓ అగ్గి రాములు తదితరులు పాల్గొన్నారు.





# సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి

**ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్ల ద్వారా,32108,వేల క్యూసెక్కులు నీరు విడుదల**

**ఇన్ ఫ్లో 65800,క్యూసెక్కులు,ఔట్‌ఫ్లో**

**76252,క్యూసెక్కులు విడుదలవుతుంది**

**నాగార్జునసాగర్ ఆగస్టు11(ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుంది,సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా 32108,నీటిని విడదాలచేస్తున్నారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 65800,క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా ,ఔట్‌ఫ్లో 76252, క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి నీరు దిగువకు విడుదలవుతుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,సోమవారం సాయంత్రానికి నీటిమట్టం 589.30 అడుగులు కొనసాగుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.9534,టీఎంసీలుగా ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7086,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 6173,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28785,క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా1,800క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 60893,క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 11(ప్రజాజ్యోతి)**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని సోమవారం రోజున మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, జూనియర్ కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరముల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రల పంపిణీ కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాయి శోభ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుండి రెండు సంవత్సరల వరకు అరమాత్ర నమిలి మింగించవలెను. రెండు సంవత్సరముల నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర ఆల్బెండజోల్ నమిలి మింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి సూపర్వైజర్లు అరుంధతి, శ్రీదేవి, శ్రీనివాస్, డాక్టర్.రంజిత్ కుమార్ ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, లత, జానకి, సుమతి, అనురాద, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆలేరు నాయకులు

మాజీ మంత్రి తో నాయకులు

**హైదరాబాద్, ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**

మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిని ఆలేరు నియోజకవర్గానికి చెందిన నాయకులు హైదరాబాద్‌లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలేరు నియోజ కవర్గం లో పార్టీ పరిస్థితి గురించి నాయకులను అడిగి తెలుసుకు



న్నారు. ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్యులతో చర్చించారు. ఆలేరు పట్టణంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలపై వివరాలు తెలియజేస్తూ, భవిష్యత్ కార్యాచరణపై మార్గదర్శనం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ ని విజయపతన నడపాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, గాదరి కిషోర్తో పాటు ఆలేరు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, మాజీ జడ్పీటీసీ బోట్ల పరమేష్, మైనార్టీ నాయకులు ఎం.డి. ఫయాజ్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పనులు, పరిశుభ్రతపై అవగాహన

ఆలేరు, ఆగస్టు 11(ప్రజా జ్యోతి): వంద రోజుల ప్రణాళిక, ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా అలేరు పురపాలక సంఘ కమిషనర్ బి. శ్రీనివాస్ సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. 11వ వార్డులో ఇంటిలో పెంచుకొనే మొక్కలు పంపిణీ చేయగా, 12వ వార్డులో తడి, పొడి, హానికారక చెత్త వేరు చేయడం, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి. జగన్ మోహన్, వార్డు అధికారులు, ఆర్పీలు పారిశుద్ధ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు



# జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-హుజూర్ నగర్ సిఐ చరమందరాజు**

**-ఆలయ ప్రాంగణాలలో రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు.**

**-జాతరలో డిజేల నిర్వహణకు పూర్తి నిషేదం**



**హుజూర్ నగర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

పట్టణంలో త్వరలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంత వాతావరణం లో జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని సిఐ చరమందరాజు కోరారు. సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్దంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక సంబందిం త ఫ్లెక్సీలు పెట్టరాదని తెలిపారు. జాతరలో డిజేలకు అనుమతి లేదని అన్నారు. జాతర కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,కంచర్ల అరవింద్ రెడ్డి,పశ్య శ్రీనివాస్ రెడ్డి,బెల్లంకొండ అమర్,పండ్ల నాగరాజు, తండు సాయిరాం గౌడ్, ప్రసాద్ గౌడ్, పేర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి- సీపీఎం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి)**

ఈనెల 18,19వ తేదీలలో భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని జి.బి.ఆర్ గార్డెన్లో జరుగు పోచంపల్లి మరియు బీబీనగర్ మండల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శిలు రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ అన్నారు. సోమవారం రోజున పోచంపల్లి కోదండరామిరెడ్డి పెద్దన్న భవనంలో కరపత్రల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు చుక్క శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతోనే ఆరోగ్యం

**గరిడేపల్లి,ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**



పిల్లల్లో నులిపురుగుల నివారణతో ఆరోగ్యం సాధ్యమని అప్పన్నపేట పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డా,అఖిల్ కిషోర్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత ఆకలి మందగించటం,నీరసం, ఆందోళన, కడుపునొప్పి,వికారం, వాంతులు,విరోచనాలు,బరువు తగ్గటం వంటి అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. అల్బండజోల్ మాత్రలు మింగడం ద్వారా పైన పేర్కొన్న అన్ని అనారోగ్య సమస్యలు తగ్గు తాయన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలు ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలన్నారు. 55 మంది విద్యార్థులకు అల్బండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో కల్మల్ చెరువు మెడికల్ ఆఫీసర్ డా,మాధవ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు,ఎన్ఎం విజయ లలిత,ఆశ వర్కర్ సంధ్య పాల్గొన్నారు.

### ఈనెల 18న కాటమయ్య బోనాల పండుగ

**వలిగొండ ఆగస్టు 11 ప్రజా జ్యోతి**

వలిగొండ పట్టణ కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య బోనాలను ఈనెల 18 సోమవారం రోజున నిర్వహించేందుకు సోమవారం కులపెద్దల సమక్షంలో బోనాల తేదీని నిర్ణయించేందుకు గౌడ సంఘం అధ్యక్షుడు కొండూరు అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాగా తేదీ18.08.2025 సోమవారం రోజున బోనాలను తీయుటకు కుల పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సొసైటీ ప్రధాన కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, కోశాధికారి మారగోని సత్యనారాయణ, మునుకుంట్ల ధనంజయ, పబ్బు మల్లయ్య, మారగొని నరసింహ, పంజాల రమేష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ

**నాంపల్లి, ఆగస్టు,11(ప్రజా జ్యోతి):**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి సిహెచ్ఓ తస్లిమా హాజరై విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులు ఉంటే పిల్లలలో పోషకాహార లోపం, రక్తహీనత ఉంటుందని అన్నారు. ఆల్బెండ జోల్ మాత్రలను తప్పక వేయించాలని సూచించారు. నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హైస్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రమాదేవి, ఉపాధ్యాయులు కృపాచారి, సుధాకర్ రెడ్డి, రాజేశ్వరి, బాసాని, దామోదర చారి, విష్ణు, నారాయణ, పాల్గొన్నారు.



### నూలి పురుగుల నివారణకు మాత్రలు వేసుకోవాలి



**వలిగొండ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

పిల్లల పొట్టలో నూలి పురుగులు చేరితే రక్తహీనత, పోషకాల లోపం ఆకలి మందగించడం కడుపునొప్పి వికారం బరువు తగ్గడం వంటి ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వీటికి నివారణగా వైద్యుల సూచనల మేరకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులి పురుగుల మాత్రలను పిల్లలకు వేశారు.

# మారుమూల గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఇప్పటికే ప్రభుత్వం గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందిస్తుంది

## గిరిజన ప్రజలకు నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషకరం

## గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాటికి

**నాగార్జునసాగర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**






మారుమూల గిరిజన ప్రాంతాలు, చెంచుగూడెంలు,పెంటల్లో నివసించే గిరిజనులకు సరైన వైద్య సేవలు అందక ఇబ్బంది పడకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా కృషి చేస్తున్న నైస్ స్వచ్ఛంద సంస్థ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు వైద్య పరమైన సేవలలో సహకరించేందుకు ముందుకు వచ్చింది,ఈ విషయమై సోమవారం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా నైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాఖీ మాట్లాడుతూ ఇప్పటివరకు వారు పనిచేసిన నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్, రాంపూర్ చెంచుపేట లతోపాటు,5 రాష్ట్రాలలో గిరిజనుల ఆరోగ్యానికై పనిచేసిన అనుభవాలను వివరించారు. చెంచులు గిరిజనులకు అవసరమైన వైద్య సహాయాలను గుర్తించి వారికి అందించడంలో తమ సంస్థ ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. చెంచుపెంటల్లో మౌలిక సదుపాయాల లేమితో వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉందని,తాగునీరు,శానిటేషన్ వంటి సమస్యలతో పాటు,ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,వృద్ధులు అందరికీ సరైన వైద్య సదుపాయంతో పాటు,ఇతర సౌకర్యాల విషయంలో తాము సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు,అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వపరంగా అవసరమైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ ఇంకా కొన్నిచోట్ల కొన్ని సేవలలో ఇబ్బందులు ఉండవచ్చని,అలాంటివాటి గుర్తించి ఆ విభాగంలో పనిచేసేందుకు ముందుకు రావాల్సిందిగా నైస్ సంస్థ ప్రతినిధులతో కోరారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత,అవగాహన లోపం,మైనర్ వివాహాలు,పౌష్టికాహారం సరిగా తీసుకోకపోవడం,వివిధ జబ్బులకు సకాలంలో చికిత్సతీసుకోకపోవడం,మైనర్ వివాహాల వల్ల యుక్త వయసుకు ముందే గర్భం దాల్చడం, రక్తహీనత,తదితర కారణాలతో గిరిజనులు బాధపడుతు న్నారని తెలిపారు. గిరిజనుల ఆరోగ్యానికి సంబంధించిన లోపాలను గుర్తించేందుకు గాను నైస్ స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోషమని తెలిపారు. నైస్ సంస్థ తన సేవలందించేందుకు గాను ముందుగా చందంపేట మండలాన్ని పైలట్ మండలం గా తీసుకొని అక్కడ సమస్యలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ చెప్పారు. దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ ఓ,మిర్యాలగూడ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవిని నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని, డిటిడిఓ,చత్రు నాయక్,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ లను సమన్వయ సమస్యల పరిష్కారానికి అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై వారానికి ఒకసారి సమావేశమై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోనెందుకు సమావేశం నిర్ణయించింది. గిరిజనులకు ఉత్తమమైన వైద్య సేవలు అందించడంలో వైద్య ఆరోగ్యశాఖ తో పాటు,మహిళ శిశు సంక్షేమ శాఖ,విద్య,ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ చెప్పారు. రక్తహీనతతో పాటు,ఇతర అన్ని అంశాలపై పనిచేయాల్సిన అవసరం ఉందని,అలాగే ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలను పై అధ్యయనం చేసి ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని గుర్తించి తెలియజేయాలని చెప్పారు.

ప్రత్యేకించి మానవ వనరులు,సామర్థ్యం పెంపుదల,అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి నిలిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,పెద్దవూర స్పెషల్ ఆఫీసర్,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ రవి,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్,రిచ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రష్మీ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,నందికొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ఇతర అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రి వివరాలను, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు తదితర వివరాలను డి సి హెచ్ డాక్టర్ మాతృ నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.





# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్టు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్




**వలిగొండ ఆగస్టు 11 ప్రజా జ్యోతి**

వలిగొండ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్ టై బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంకోజు భాస్కర్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, ఐటిపాముల రవి, బత్తిని పాండు, బత్తిని నాగేష్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు పెద్ది శ్రీధర్,ఉపాధ్యాయులు గులాం జిలాని, జ్యోతి,విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తా

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి,ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని 30వ వార్డు పహాడినగర్ లో పర్యటించి,వార్డు ప్రజలను సమస్యలు అడిగి తెలుసు కున్న,భువనగిరి నియోజ కవర్గం, ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి,ఈ సందర్భంగా వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్య మరియు సి.సి రోడ్డు సమస్యలు వార్డులో ఉన్న ఇతర సమస్య లను వార్డు,ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న ఇంటి పనులను పరిశీలించి ఇంటి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని తెలిపారు. అదే విధంగా ఇందిరమ్మ లబ్ధిదారులు మొదటి విడత ఇందిరమ్మ ఇంటి బిల్లులు వచ్చాయాని ఎమ్మెల్యే కు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ లయిక్ అహ్మద్ జబ్బార్ సయ్యద్ అహ్మద్,సల్మాన్ ఖాన్,కామిల్ బబ్బు,భువనగిరి సత్య నారాయణ,గౌరి శంకర్,శ్రీను పాల్గొన్నారు.



# అదనపు చార్జీల వసూలు నిరసిస్తూ ఆర్టీసీ డిపో ఎదుట సేవాలాల్ సేన ధర్నా

**మిర్యాలగూడ ఆగస్టు 11,( ప్రజాజ్యోతి ):**



పర్వదినాల సందర్భంగా స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికుల దగ్గర అడ్డగోలుగా అదనపు చార్జీలు వసూలు చేయటాన్ని నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదుట సేవాలాల్ సేన నాయకులు ధర్నా చేపట్టారు. నినాదాలు చేస్తూ బస్సులను కదలనీయకుండా డిపో ఎదుట బైఠాయించారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏన్నడూ లేని విధంగా తెలంగాణ ఆర్టీసీ ఏ చిన్న సందర్భం వచ్చిన, పండుగ వచ్చినా ప్రయాణికుల వద్ద అదనపు చార్జీలు వసూలు చేయడం ఆర్థిక దోపిడీ చేయడమేనని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు చార్జీలు అంటూనే, మరోవైపు అడ్డదారిలో అదనపు వసూలు చేస్తూ ప్రజలను దోచేస్తుందన్నారు ఇది చాలా దుర్మార్గమైన చర్య అని సేవాలాల్ సేన దీనిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన ఆయనకి పత్రాన్ని డిపో మేనేజర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు దస్రు నాయక్, రమేష్,అనిల్ నాయక్, రాందాస్ నాయక్, హరీష్ బాబు నాయక్,చందు నాయక్, దినేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడరూరల్, ఆగస్టు 11,(ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ మండలం గూడూరు శివారులో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభించినట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు. గ్రామ శివారులోని శ్రీరామ్ ఫైనాన్స్ కు చెందిన గోదాం ముందున్న ఖాళీ స్థలంలో చనిపోయి ఉన్నాడని, మృతిని వయసు సుమారు 40-45 మధ్య ఉంటుందని, మృతిని వంటిపై బూడిద రంగు ఆఫ్ షర్ట్, పెద్ద గళ్ళు ఉన్న బూడిద రంగు లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. కొద్దిరోజులుగా గ్రామంలో భిక్షాటన చేస్తూ ఉన్నట్లుగా ప్రాథమికంగా సమాచారం అందిందన్నారు. పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతిని పూర్తి వివరాలు తెలియనందున ప్రభుత్వ మార్చరీలో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరికైనా మృతుని యొక్క వివరాలు తెలిసినట్లయితే పోలీసులకు (8712670189,8712670151) సమాచారం అందించాలని కోరారు.

# భవిత సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**తుర్కపల్లి మండలం, ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**

తుర్కపల్లి మండల కేంద్రంలోని



ప్రాథమిక పాఠశాలలో భవిత సెంటర్ భవన నిర్మాణానికి మండల విద్యాధికారి మాలతి శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జే అరుణ,ఇంజనీర్ అమరేందర్ రెడ్డి,భవిత ఉపాధ్యాయురాలు సరళ ,మీనా,ం మేష్, కంప్యూటర్ ఆపరేటర్ డీ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం: స్వామి బోధమయానంద

## విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బోధమయ్య నందాజీ

**ఆలేరు, ఆగస్టు 11(ప్రజా జ్యోతి):**

మన ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమ ని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు పూజ్య స్వామి బోధమయానందజీ మహారాజ్ అన్నారు. సోమవారం ఉదయం ఆలేరు పట్టణములోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో జరిగిన "స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విగ్రహావిష్కరణ అనంతరం స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి. ఆయన ఎన్నో కష్టాలను అధిగమించి అమెరికా వెళ్లి విశ్వమత మహాసమ్మేళనంలో అమూల్యమైన సందేశాన్ని అందించి ప్రపంచాన్ని ఆకర్షించారు. తక్కువ కాలం జీవించినా, వెయ్యి సంవత్సరాల వరకు చైతన్యం నింపగలిగిన జ్ఞానాన్ని ఇచ్చారు. మహాత్మాగాంధీ లాంటి దేశభక్తులు కూడా ఆయన స్ఫూర్తితో నడిచారు అని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తితో, ఆత్మవిశ్వాసంతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను వివేకానంద చూపిన మార్గంలో నడిపించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత స్వావలంబి భారత్ అభియాన్ కన్వీనర్ జి. రమేశ్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని



సూచించారు. పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, వి.స్వాతి, ఎం.మౌనిక, ఆర్.పద్మలతతో పాటు పూర్వ పాల్గొన్నారు.

# ఈనెల 13 లోగా రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి



**దామరచర్ల, ఆగస్టు 11,( ప్రజాజ్యోతి ):**

కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు ఈనెల 13 తారీకు లోపు రైతు భీమా కు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీర సైదులు కోరారు. సోమవారం కొండ్రపోలు క్లస్టర్ లో రైతుల దరఖాస్తులు స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కొండ్రాపోల్ క్లస్టర్లో 222 మంది రైతులు దరఖాస్తు చేసుకోలేదని వారంతా ఇప్పుడు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో భీమా దరఖాస్తు చేసుకున్న రైతులు నామిని చనిపోయిన, లేదా ఏద్దైనా సవరణలు చేయాలంటే అవకాశం కూడా ఉందన్నారు. రైతు భీమా చేసుకోవటం వలన రైతులు ఏ కారణం చేతనైనా చనిపోతే ఐదు లక్షల బీమా సొమ్ము కుటుంబానికి ఆసరాగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన వస్తుపుల సాయి కిరణ్

**భువనగిరి,ఆగస్ట్ 11**



(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ,15 వ వార్డు కి చెందిన రాచమల్ల కిషన్ గుండెపోటుతో మరణించిన సందర్బంగా వారి కుటుంబాన్ని పరామర్శించి,ధైర్యం కల్పించి 4000/-రూ,ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తుపుల సాయి కిరణ్ ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,భవిష్యత్తు లో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అదే విధంగా కుటుంబం లో ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో సమస్యలపై స్పందిస్తూ పేద వారి కష్టాలను తీరుస్తున్న కాంగ్రెస్ నాయకులు వస్తుపుల సాయి కిరణ్

**భువనగిరి,ఆగస్ట్ 11**



(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ15వ,వార్డు లో గత 3రోజుల నుండి పడ్డ,వర్షాలకు భారీ వేప చెట్లు కరెంట్ తీగలపై పడి పోవడం తొ కాలనీ మొత్తం అంధకారంగా తయారయ్యిందని తెలిసిన వెంటనే కరెంట్ అధికారులకు విషయం తెలియజేసి,వార్డు సభ్యులతో కలిసి చెట్లను పక్కకు జరిపి మొత్తం శుభ్రం చేసి,అర్ధరాత్రి విద్యుత్ అధికారులను,పిలిచి దగ్గరుండి మరీ వార్డులో విద్యుత్ వేయించడం జరిగింది.కాలనీ లో ఏది జరిగిన వెంటనే,స్పందించి కాలనీ ప్రజల సమస్య లను తీరుస్తున్న సాయి కిరణ్ కు కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# సేవా భావంతో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

## అధునాతన పరికరాలతో ప్రియాంక హాస్పిటల్ ప్రారంభం




**చౌటుప్పల్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి ) :**

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రులలో సేవా భావంతో నాణ్యమైన వైద్యం అందించాలని రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ ఛైర్మెన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో అపోలో ఫార్మసీ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన ప్రియాంక హాస్పిటల్ ను సోమవారం చైర్మన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియాంక ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ శ్వేతా ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ వెనుక గత 5 సంవత్సరముల నుండి (గైనకాలజిస్ట్) ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని, హాస్పిటల్లో ఇప్పుడు చిన్న కొండూరు రోడ్డుకు మార్చడం జరిగిందని, ప్రజలు గమనించాలని కోరారు. త్రీడీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక వారం పాటు ఉచిత ఓపిని చూడడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేస, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ శ్వేతా ప్రియాంక -సుధీర్ దంపతులు శాలువాలతో సన్మానించారు.

# జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన పారిశుద్ధ్య కార్మికులు

## రెండు నెలల వేతనం చెల్లించమని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్, కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పారిశుద్ధ కార్మికులు.



**నాగార్జునసాగర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)**

నందికొండ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు,సోమవారం ఆరోగ్య సంరక్షణ సమావేశం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో,నిర్వహించారు,ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,పాల్గొన్నారు,ఈ సందర్భంగా స్థానిక నందికొండ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు జిల్లా కలెక్టర్ మూడు నెలల జీతాలు మరియు రెండు సంవత్సరాల ఎంప్లాయీ ప్రొవిడెంట్,ఈఎస్ఐ,లు,రాక అనేక ఇబ్బందులు పడుతున్నామనివినతిపత్రం అందించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి,రెండు నెలల వేతనాలు,14వ ఆర్థిక సంఘం నిధులనుంచి విడుదల చేయాలని,అదనపు కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు,రెండు నెలల జీతాలు విడుదల చేయడంతో పారిశుద్ధ్య కార్మికులు కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో,చేను, అనురాధ వెంక టమ్మ, ఎస్కే జానీ,రామ్ సాయి,వెంకట్ రెడ్డి,లక్ష్మణ్,లక్ష్మి,రవి ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదు:

**- కొలను శ్రీనివాస్ రెడ్డి**

చౌటుప్పల్, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి ) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి చలమల్ల కృష్ణారెడ్డికి లేదని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎంపీగా, ఎమ్మెల్యేగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా చేసిన సేవలు మరువలేని మరువలేనన్నారు. మునుగోడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న రాజగోపాల్ రెడ్డిని విమర్శించే స్థాయి చలమల్ల కృష్ణారెడ్డికి లేదని ఆరోపించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలలో, ఒక శాతం కూడా చలమల్ల కృష్ణారెడ్డి చేయలేదని, రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే ముందు తన స్థాయిని చూసుకోవాలని కృష్ణారెడ్డికి చురకలు అంటించారు. చలమల్ల కృష్ణారెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, ఎన్నికల సమయంలో బిజెపిలోకి చేరి కాంగ్రెస్ పార్టీకి చేసిన నష్టాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ మర్చిపోదన్నారు.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్ ,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోటి 11 లక్షల 76 వేల రూపాయలు. 312 చెక్కులు బాధితులకు పంపిణీ చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి,మోతె మండలం పార్టీ అధ్యక్షుడు కేసర సంతోష్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాలిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మందలపు శేషు, పాలకి సురేష్, తూమాటి నాగిరెడ్డి ఇర్ల లక్ష్మారెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, కొనతం శ్రీనివాస్ రెడ్డి,వట్టికూటి నాగయ్య, సుందరి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.





# ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం

**నూతన చైర్మన్ గా పన్నాల రాజు రెడ్డి**

చౌటుప్పల్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి ) ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి నూతన చైర్మన్ పన్నాల రాజిరెడ్డి అన్నారు. సోమవారం దేవలమ్మ నాగారంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ అవరణంలో పాలక మండలి ఛైర్మన్గా రాజు రెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. ఎండోమెంట్ అధికారి వెంకటలక్ష్మి శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ పన్నాల రాజు రెడ్డి, పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పన్నాల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వరకంతం సురేందర్ -రెడ్డి అమృతమ్మ, వరకంతం రంగారెడ్డి - సరళ దేవి, శ్రీ ఆది మాహ విష్టు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, మాజీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త, నాయకులు సురుగు శ్రీనివాస్ గౌడ్, సుర్వి నరసింహ గౌడ్, ఎండి బాబా షరీఫ్, ఆవుల యేసు, బొమ్మ మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చండూరు కస్తూర్బా పాఠశాల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యం - కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చండూరు ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి):**

మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం చండూరు కస్తూరిబా బాలికల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసినారు. విద్యార్థులు తినే ఆహారం కూరలను రుచి చూసి ఆహార నాణ్యత పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిన కూడా నాణ్యత పెరగలేదు. విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యం అని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు వండిన ఆహారానికి కుదరని పొంతన వండిన ఆహారం ఇంతమంది విద్యార్థులకు ఎలా సరిపోతుందంటూ సిబ్బంది పై ఆగ్రహించారు. డార్మెటరీ హాల్స్ తరగతి గదులు వంటగది పాఠశాల ను, చుట్టూ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులతో ముఖాముఖి గా అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి విద్యార్థినులు తీసుకొచ్చినారు. వేడి నీటి సదుపాయం, పడుకోవడానికి బెడ్స్ పరుపులు, బ్లాంకెట్స్ , ఆట స్థలం బాత్రూమ్స్, టాయిలెట్స్ కల్పించాలని ఎమ్మెల్యే ని విద్యార్థినులు కోరారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థినులు కోరిన అంశాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు.

# చెరువుగట్టు ప్రాథమిక పాఠశాల కు సౌండ్ బాక్స్ లు అందజేసిన మల్లికార్జున్ రెడ్డి




**నార్కట్ పల్లి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామం లో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విజ్ఞప్తి మేరకు సౌండ్ బాక్స్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు కు నల్గొండ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లి కార్జున్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం అందజేశారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. చెరువుగట్టు మాజీ సర్పంచ్ మాల్ల బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమైన ఏ సహాయం కావాలన్నా భవిష్యత్తులను ఇంకా మంచి వస్తువులను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సౌండ్ బాక్స్ లు పాఠశాలలో సాంస్కృతిగా విద్యా కార్యక్రమాలకు జాతీయ పండుగలు సైన్స్ ఫెయిర్ వంటి సందర్భాల్లో చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు సౌండ్ బాక్స్ లు పరికరం అందుకున్నందుకు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులందరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి బుంగరాజు**



**మునగాల ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల వ్యాప్తంగా అని రైతు వేదికలలోరైతుల నుండి రైతు బీమా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మునగాల మండల వ్యవసాయ అధికారి బుంగరాజు తెలిపారు. ఇప్పటివరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు, రైతు వివరాలు లేదా నామిని వివరాలు ఏమైనా మార్పుచేసుకోవాలన ుకునేవారు రేపు సాయంత్రం ఐదు గంటల వరకే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా 39 కొత్త దరఖాస్తులు వచ్చినట్లు ఆయన అన్నారు.

# నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం ..తహసీల్దార్ కవిత

**గరిడేపల్లి,ఆగస్టు 11,( ప్రజా జ్యోతి):**



నులి పురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క ఆల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బండ కవిత అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.పిల్లల్లో నులిపురుగుల నిర్మూల కోసం చేపడుతున్న కార్యక్రమానికి వైద్య ఆరోగ్య సిబ్బందికి అందరు సహకరించాలని ఆమె కోరారు. మండల వైద్యాధికారి డాక్టర్ వి. నరేష్ మాట్లాడుతూ 01 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగులను నిర్మూలించేందు కు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మాత్రల వలన పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని,రక్తహీనతను, అలసటను తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ మాత్రలు అంగన్వాడీ కేంద్రాల్లో,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ఆరోగ్య కేంద్రాలలో పంపిణీ చేస్తున్నామన్నారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 2,418 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్,ఎంపీఓ ఇబ్రహీం,హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య, వెంకటరమణ,ఏపీవో సురేష్, ఏఎన్ఎంలు కవిత,అంజలి,ఆశా కార్యకర్తలు ఉమా,సైదమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు కు ఘన సన్మానం

## సన్మాన సభలో పలువురు ప్రాజెక్టు సిబ్బంది శుభాకాంక్షలు

**నాగార్జునసాగర్ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెంట్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావు కు కార్యాలయంలో వివిధ కేటగిరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రాజెక్టు సిబ్బంది,ఆయనకు ఘనంగా సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,నాగార్జున సాగర్ ప్రాజెక్టులో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున రావు,శుక్రవారం సూపరిడెంట్ ఇంజనీర్ ఉన్నత బాధ్యతలు చేపట్టారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్సీ కార్యాలయంలో,ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న,కార్యాలయం,సిబ్బంది, డ్యామ్ సిబ్బంది, ఎస్సీ మల్లికార్జునరావుకు పూల బొకేలతో, సాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో డ్యామ్ అధికారులు,మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

**మునగాల ఆగస్టు 11 ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు గల పిల్లలకు ఆల్బెండజోల్ (నులి పురుగు టాబ్లెట్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల ప్రాథమిక వైద్యాధికారి రవీందర్, మండల హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ సురేష్ గౌడ్ ,రిటైర్డ్ ఎంఈఓ రవి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ , ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, పాల్గొన్నారు.



# వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

-మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డులో మొక్కలు పంపిణీ చేశారు. ఇంటికొక మొక్కని నాటి భవిష్యత్తు తరాలకి నీడ నందిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మూడో వార్డు ఆఫీసర్ అశోక్, ఆర్ పి మంజుల, మున్సిపాలిటీ ఉద్యోగులు విజయ్, జవాన్ వెంకటేశ్వర్లు, వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# భీమారం సూర్యాపేట రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

## – సిపిఎం మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి డిమాండ్



మిర్యాలగూడ,ఆగస్టు 12, (ప్రజాజ్యోతి):–

భీమవరం సూర్యాపేట రోడ్డును గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు అధికారులు, సమస్యను పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ 15 సంవత్సరాలు కావస్తున్న రోడ్డు పూర్తి కాకుండా పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలు వచ్చి ప్రజలు నడవలేని పరిస్థితిలో బస్సులు తిరగలేని పరిస్థితిలో భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉన్నదన్నారు. ఇప్పటికీ ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ రోడ్డు పూర్తి కాకముందే ఈ కాంట్రాక్టర్ మరో రోడ్డు నిర్మాణం చేపట్టి, పనులను గాలికి వదిలేస్తా వున్నాడని,కాంట్రాక్టర్ పై చట్టపర చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వేములపల్లి అడ్డరోడ్డు నుండి భీమారం బ్రిడ్జ్ వరకు రోడ్డు మరమత్తులు తక్షణమే చేయాలని వారు కోరారు. లేనిఎడల అధికారులు గాని ప్రజాప్రతిని గాని ఈ రోడ్డున తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు. ప్రజల బాధలు పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు, అధికారులు అవసరమా అని ఆయన ప్రశ్నించారు.. సమస్యను ఈ నెల 14కల్లా పరిష్కరించకపోతే 17న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడ్తామని శశిధర్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో లింగయ్య, వెంకటరమణ, శ్రీహరి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సాగర్ నుంచి తరలించవద్దని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

నాగార్జునసాగర్ ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)



నాగార్జున సాగర్,కెనరా బ్యాంకు హాలియాకు తరలించవద్దని నాగార్జునసాగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు కొమ్ము రాందాస్ జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు, సోమవారం నందికొండ మున్సిపాలిటీలో ఆరోగ్య సంరక్షణ సమావేశం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు రామదాసు అదనపు కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాగార్జునసాగర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,గిరిజనులు,డ్వాక్రా సంఘాలు,రిటైర్డ్ ఉద్యోగులు,వ్యాపారస్తులు,దాదాపు 20వేల ఖాతాదారులు ఉన్నారు,నాగార్జునసాగర్ లో ఈ కెనరా బ్యాంక్ సుమారు 50 సంవత్సరాలుగా సేవలందిస్తుంది ఈ కెనరా బ్యాంకుకు,సుమారు 100 కోట్ల వరకు వ్యాపారస్తులు మిగతా ఖాతాదారులు లావాదేవీలు ఉన్నాయి,బ్యాంకు ఖాతాదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,హాలియా కు తరలించడం సరైనది కాదని ఆయన అన్నారు.

## 42 శాతంను అడ్డుకున్న బిజెపి కి పుట్టగతులు ఉండవు

### మునుగోడు ఎమ్మెల్సీనెల్లికంటి సత్యం

మునుగోడు, ఆగస్టు, 11,( ప్రజా జ్యోతి )

మునుగోడు మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుని అన్ని రాజకీయ పార్టీలు సమర్థించినవి ముస్లిం పేరుతో బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని అన్నారు. అనేక రాష్ట్రాలలో బిజెపి ముస్లింల కు రిజర్వేషన్ లు ఇస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో బీసీ పేరుతో అడ్డుకోవడం సరైనది కాదు. తరతరాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా బీసీలు నష్టపోతారు. అత్యధిక జనాభా గల బిసిలు ఉన్న రాష్ట్రం. ఈ రాష్ట్రంలో బండి సంజయ్ కిషన్ రెడ్డి లు బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు బీజేపీ పార్టీ ఈ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎత్తివేయాలని పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నారు. ఇలాగే బిజెపి అవలంబిస్తే బీసీలు ఎస్సీలు ఎస్టీలు గ్రామాలలో అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలకు ఎలాంటి షరతులు లేకుండా బిల్లులు ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో ఇంకా లబ్ధిదారులు ఇంకా లబ్ధిదారులు ఉన్నారని వారికి కూడా ఇండ్ల మంజూరు ఇవ్వాలని ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కర్యదర్శి చాపల శ్రీను,%కూాళీ% జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం,బండారు శంకర్,భీమనపల్లి రమేష్,లాలు దయాకర్,పాండు పాల్గొన్నారు .



## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

మునగాల ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):–

మునగాల మండల కేంద్రంలోని స్థానిక హరిజన కాలనీలో సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహా ఐపీఎస్ ఆదేశానుసారం షి టీమ్స్, డ్రగ్స్ ,సైబర్



నేరాలు, రోడ్డు ప్రమాదాల పైన పోలీసు కలా బృందం చే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకొని సైబర్ మోసగాల వల్ల మోసాలకు గురికావద్దు అని, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు ,ఓటీపీ వివరాలు, ఇతరులకు తెలుపవద్దు అని , ఏవైనా మెసేజ్లు వస్తే వాటిలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని ,అలాగే అల్లర్లు గాని, గొడవలు కానీ సృష్టిస్తే 100 కు డయల్ చేయాలని ,ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను మహిళలను వేధింపులకు గురి చేస్తే 8712686056 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారివివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అని, అనవసరమైన గొడవలకు పోయి యువకులు కేసులలో ఇరుక్కోవద్దని ,శాంతియుత వాతావరణం కలిగి ఉండాలని అన్నారు.

## మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

కోదాడ టౌన్ ,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):

కోదాడలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూర్యాపేట జిల్లా " షీ టీమ్" ఆధ్వర్యంలో కోదాడ విభాగం వారు విద్యార్థులకు చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా... "కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ యం. కవిత " పాల్గొని ఆమె మాట్లాడుతూ సమాజంలోని అమ్మాయిలు, మహిళలు సురక్షితంగా ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా వాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. అమ్మాయిలను, విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించడంజరుగుతుందని, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే ఆకుతాయిల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇస్తామని, అయినప్పటికీ నేరం చేసి పట్టుబడితే నిర్భయ కేసులు పెడతామని ఆమె హెచ్చరించారు. షీ టీం బృందం నిఘా సూక్ష్మ కెమెరాలతో, సాధారణ దుస్తులతో జనంలో కలిసిపోయి ఆకతాయిలను, వేధింపులకు గురి చేసే వారిని గుర్తిస్తున్నామని అందుకే ఇలాంటి కార్యకలాపాలకు




విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ టీం ప్రతి ఒక్కరికి ఈ నేరాలపై అవగాహన ఉండేలా సదస్సులు, కౌన్సిలింగులు చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ .పిచ్చిరెడ్డి, షీ టీం బృందం కానిస్టేబుల్ కె.సాయి జ్యోతి, కానిస్టేబుల్ జి. నాగేంద్రబాబులతో పాటుగా అధ్యాపకులు జి. యాదగిరి, వి. బల భీమారావు, ఆర్. రమేష్, పి .రాజేష్, ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి .వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, జి .నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్కే ముస్తఫా, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె. ఆరిఫ్, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్ .చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టి.మమత, డి.ఎస్. రావు విద్యార్థులు పాల్గొన్నారు.



# అధునాతన హంగులతో రాయల్ సాయి కృష్ణ హౌసింగ్ కాలని ప్రారంభం






నల్గొండ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)

నలగొండ పట్టణ సమీపంలోని గిరకబాయి గూడెం లో రాయల్ రియల్ ఎస్టేట్ అండ్ బిల్డర్స్ మేనేజింగ్ పార్ట్నర్ మహమ్మద్ బసీరుద్దీన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ సాయి కృష్ణ హౌసింగ్ కాలనీని ఆదివారం నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా తమ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల్ సాయి కృష్ణ హౌసింగ్ కాలనీ హైదరాబాద్ రోడ్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిటిసిపి మరియు రేరా అప్రూవుడ్ లేఔట్ కలిగి అన్ని అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సరసమైన ధరలో ప్లాట్లు ను విక్రయిస్తున్న రాయల్ సాయి కృష్ణ హౌసింగ్ కాలనీ యజమాన్యాని అభినందిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని నల్గొండ పట్టణ ప్రజలు మరియు గ్రామీణ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషులు మిత్రులు వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతహాగా రోడ్డు మరమ్మత్తులు చేసిన పోలీసులు

తుర్కపల్లి మండలం, ఆగస్టు 11(ప్రజా జ్యోతి)

తుర్కపల్లి మండలం జేతీరామ్ తండా కాల్వ వద్ద నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారి 161 ఏ ఏ రోడ్డు నందు ఏర్పడిన గుంతలను తుర్కపల్లి పోలీసులు తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు? ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తకియోద్దీన్ పోలీసులు రవి నాయక్, ఆంజనేయులు, పాల్గొన్నారు



# నూతన హెల్త్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమం

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాను సారం

## ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు, ఆగస్టు, 11, (ప్రజా జ్యోతి )

మునుగోడు నియోజకవర్గ లోని ఊకోండి గ్రామంలో నూతన హెల్త్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ.,మండల పార్టీ అధ్యక్షుడు బిమనపల్లీ,సైదులు.,ఎంపీడీవో విజయభాస్కర్. ఏఈ సతీష్ రెడ్డి.



డాక్టర్ నర్మదా. మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,పంచాయతీ సెక్రటరీ గీతా.నడింపల్లీ యాదగిరి.మేడి యాదగిరి .పాల్వాయి చెన్న రెడ్డి.వట్టికోటి శేఖర్.బూడిద లింగయ్య.కుంభం చెన్నారెడ్డి.పోగుల ప్రకాష్.ఆరేళ్ల సైదులు.గోపగౌని పాపయ్య.బరిగల సైదులు. మదగోని దేవలోకం. భీమగౌని స్వామి.నిమ్మల స్వామి.బొడ్డుపల్లి యాదయ్య. బోయపల్లి శంకరయ్య బోయపల్లి వెంకన్న బొడ్డుపల్లి కృష్ణయ్య బోయపల్లి శ్రీను బొడ్డుపల్లి నగేష్ కట్లకుంట్ల వెంకన్న రామస్వామి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# నేర నియత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి



## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)

నేర నియంత్రణలో బాగంగా మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలనీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ షి లేడీస్ నల్గొండ బి లీప్స్ అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, సీసీ టి ఎన్ సి టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు. ఈ సమావేశం ఏ ఎస్పీ మౌనికబ్,అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, ఉమెన్స్ పిఎస్ సిఐ కరుణాకర్, ఆర్ ఐ సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ ఆగస్టు 11(ప్రజా జ్యోతి)**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు

తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు

ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,**

దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.

# ఎరువుల షాపుల రూటే సపరేటు...

## అధికారులు వస్తున్నారంటే... మూసివేతే అధికారులను మచ్చిక చేసుకుంటున్న వైనం

**తుంగతుర్తి, ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ఎరువుల విత్తనాల షాపు తనిఖీలకు అధికారులు వస్తున్నారంటే ఏదో ఒక వంకతో అకస్మాత్తుగా షాపు మూసి వేస్తున్నారు.తనిఖీలకు అధికారులు వస్తున్నారని సమాచారం ముందుగానే తెలుసుకొని షాపులను మూసి వేస్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల రూటే సపరేట్ గా మారింది.గత నాలుగు నెలల క్రితం జిల్లా నుంచి విజిలెన్స్ అధికారులు తనిఖీలకు వస్తున్నారని సమాచారం ముందుగానే తెలుసుకున్న ఓ వ్యాపారీ తన షాప్ మూసి వేశాడు. గత మూడు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ తుంగతుర్తిలో ఆకస్మిక తనిఖీలకు వస్తున్నారని సమాచారం కూడా తెలుసుకొని ఆ వ్యాపారి మూసివేయడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు వస్తున్నారని సమాచారం రాగానే అప్పటివరకు నడుస్తున్న దుకాణం అకస్మాత్తుగా మూసివేయడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు వస్తున్నారని సమాచారం రాగానే ఆ సదర్ వ్యాపారి తమ ఎరువుల దుకాణాన్ని ఎందుకు మూసి వేస్తున్నాడని తోటి వ్యాపారులు గుసగుసలు వినిపిస్తున్నాయి. షాపులో ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు విత్తనాలు లేకపోవడం వల్లనే కాకుండా



గుర్తింపు లేని బయో మందులు కూడా అమ్ముతున్నాడని గతంలోనే ఆ వ్యాపారిపై అనే ఆరోపణలు వచ్చాయి. ఎరువుల బస్తాల పై కూడా ఎలాంటి ఎమ్మార్పీ రేటు లేకుండా ఎరువుల బస్తాలు కూడా అన్నాడని అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయి ఆ సదర్ వ్యాపారి భయపడి అధికారులు వచ్చిన రోజునే మూసివేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. మండల వ్యవసాయ అధికారులు నామమాత్రంగా అట్టి షాపును తనిఖీలు చేస్తున్నారని విమర్శలు వెలుతున్నాయి. అట్టి షాపు దుకాణం ముందు స్టాక్ నిల్వ ధరల పట్టిక. రిజిస్టర్లు రికార్డులు అవేమి అమలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు షాపులను పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో ఎరువుల షాపులో యజమానులు అవసరం లేని బయో మందులను రైతులకు అంత కడుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. అంతేగాక ఏరియా బస్తాలు నిల్వ చేసుకుని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒక్కో బస్తాకు 100 నుండి 150 రూపాయల పెంచి గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారని ఇవన్నీ వ్యవసాయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు ఎరువుల షాపులను తనిఖీ చేసి గుర్తింపు లేని మందులను అరికట్టి రైతులను కాపాడవలసిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని రైతులు భావిస్తున్నారు.

# లోక్‌సభ ముందకు కొత్త ఆదాయపన్ను చట్టం

ప్రవేశ పెట్టిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,**

కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను (నం.2) బిల్లు-2025ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వాస్తవానికి ఈ బిల్లును ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. అయితే.. విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాన్ని సెలెక్ట్ కమిటీకి పంపించింది. కమిటీ- ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. దానికి అనుగుణంగా నవీకరించి మరోసారి లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. అదేవిధంగా టాక్సేషన్ చట్టాల (సవరణ) బిల్లునూ ప్రవేశపెట్టింది. సెలెక్ట్ కమిటీ- సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, 66 బడ్జెట్‌లలో (రెండు మధ్యంతర బడ్జెట్లు- కలిపి) ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు కొత్త బిల్లును రూపొందించారు.